# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

శుక్రవారం । 8 । మార్చి । 2024 । పేజీలు: 9

## పరిమితికి మించి ఆటోలో
# కూలీల ప్రయాణం



### ఎంత చెప్పిన వినిపించుకోని కూలీలు

మోతె మార్చి 7 ( ప్రజా జ్యోతి ): ఎంత చెప్పిన వినిపించుకోకుండా పరిమితికి మించి ఆటోలో కూలీలను డ్రైవర్ లాభ పేక్ష కోసం ఎక్కిచుకొని ఆటో డ్రైవర్ తొందరగా గమ్యం చేరాలనే ఉద్దేశంతో మిత్తిమీరిన అతి వేగం తో రహదారుల వెంట ..మిగతా 2లో




## బంధాల బరిలో విజేత

నీ మనసే నవనీతం.....
నీ చూపే చల్లని వెన్నెల.....
నీ నవ్వే పువ్వుల వాన.....
నీ మాటే మధురం......
నీ రూపే రమణీయం......
నీ వ్యక్తిత్వం హిమోన్నత శిఖరం......
నువ్వు కోపం లో అపరకాళికవే ఓ మహిళ.....
బాలవై, భగినివై, భార్యవై, తల్లివై, బంధాల బరిలో విజేతగా
నిలిచిన ఓ భామ......
నిన్ను మరచి, నీ వారిని మరచి, త్యాగశీలి వై,
దివి నుండి మెట్టినింటికి దేవతలా దిగివచ్చిన ఓ వనిత.....
మంద హస్మితవై,
మందగమనవై, మగని మాటే మంత్రంగా మసలి, నీ మనుగడనే
మరచిన ఓ మగువ......
ఇందులేదు అందుగలదని అనకుండా, అన్నింటా తానై ధరిత్రి
ఆకాశాల్లో సగమై నిలిచిన ఓ ఇంతి.
నభ నక్షత్రాలను చుంబించి విశ్వాన్ని సైతం అబ్బురపరచిన ఓ
ధీర నారి.
సాహజంలో, సమయపాలనలో, సమర్ధతతో సాటిలేని
సంధించిన బాణంలా ఇంటాబయటా సాగే ఓ సఖీ....
తరగని సహనం చెదరని చిరునవ్వుతో
అన్ని బంధాలలో అనురాగం కురిపిస్తూ
ఈ మానవ జాతిని తరింపజేసే ఓ తరుణీ...
నీకు జోహార్లు..జోహార్లు...జోహార్లు.....

రచన: కస్తూరి, సూర్యాపేట

## వరంగల్ జిల్లా జనగామలో
# కోమటిరెడ్డి సుశీలమ్మ వృద్ధాశ్రమం
## ప్రారంభించిన మంత్రి సీతక్క





### ఆశ్రమం నిర్మించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
### 14 కోట్లతో 144 మంది వృద్ధులకు ఆశ్రమ నిర్మాణం
### అభాగ్యులైన మహిళా వృద్ధులకు అండగా ఆశ్రమం
### ప్రారంభోత్సవానికి వెళ్ళిన మునుగోడు కాంగ్రెస్ నేతలు

సంస్థాన్ నారాయణపురం, మార్చి 07, (ప్రజాజ్యోతి) : వరంగల్ జిల్లా జనగామలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన తల్లి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరుతో నిర్మించిన వృద్ధాశ్రమం ప్రారంభోత్సవానికి మునుగోడు నియోజకవర్గం నుంచి పలువురు కాంగ్రెస్ నేతలు తరలి వెళ్లారు. 14 కోట్ల రూపాయలతో 144 మంది అభాగ్యులైన మహిళా వృద్ధులకు అండగా నిలిచిందుకే వృద్ధాశ్రమాన్ని నిర్మింప చేశారు. రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి సీతక్క చేతుల మీదుగా గురువారం ఆశ్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మునుగోడు నియోజకవర్గం నుంచి పలువురు కాంగ్రెస్ నేతలు తరలి వెళ్లారు. మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, ఎంపీపీలు గుత్తా ఉమా ప్రేమ్చంద్ రెడ్డి, తాడూరు వెంకటరెడ్డి, జడ్పీటీసీలు వెంకటేశ్వర్ రెడ్డి, నారా బోయిన స్వరూప రవి ముదిరాజ్, మాజీ ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, సంస్థాన్ నారాయణపురం నుంచి కాంగ్రెస్ ముఖ్య నాయకులు గుత్తా ప్రేమ్చందర్ రెడ్డి, ఉప్పల లింగస్వామి, మందుగుల బాలకృష్ణ, ఏపూరి సతీష్, ముద్దంగుల నరసింహ, కొండేటి నరసింహ, కరెంటు బిక్షపతి నాయక్, బుజ్జి నాయక్, బాలు నాయక్, నోముల మాధవరెడ్డి, పర్సనగొని నరసింహ, మెరుగు జంగయ్య, వట్టి కోట శేఖర్, శ్రీను నాయక్, ఉప్పల కృష్ణ, రాచకొండ రమేష్, వీరమల్ల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## మునగాల మండల జడ్పీటిసిగా
# నల్లపాటి ప్రమీల-శ్రీనివాస్ కొనసాగుతారు
### స్టే ఇచ్చిన హైకోర్టు



మునగాల మార్చి 7 (ప్రజా జ్యోతి): 2019లో జరిగిన జెడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఎం పార్టీ అభ్యర్థిగా దేశిరెడ్డి జ్యోతి పోటీ చేయగా ..మిగతా 2లో

## ఇరుకు రోడ్డులో
# ప్రయాణం సాగేదెలా
### ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థులు
### రోడ్డు వెడల్పు లేక... ఇబ్బందులు పడుతున్న వాహన దారులు



2



## పరిమితికి మించి ఆటోలో కూలీల ప్రయాణం

మొదటి పేజీ తరువాయి...

ఇష్టరాజ్యాంగం సెల్ ఫోన్ మాట్లాడుతూ. సౌండ్ సిస్టం తో పాటలు పెట్టుకుని నిర్లక్ష్య వైఖరితో డ్రైవింగ్ చేయడం వలన ప్రమాదాలు జరుగుతున్నా యని ప్రజలు వాపోతున్నారు.కన్నుమూసి తెరిసేసరికే ప్రమాదం పొంచిండటంతో నలుగుతూన్నా బ్రతుకులులవి ఇదిలా ఉండగా ఫిబ్రవరి నెల 28వ తారీఖున సూర్యాపేట జిల్లా మోతె మండల పరిధిలోని హుస్సేనబాద్ గ్రామానికి మిరప తోట ఏరేందుకు కూలీలు ఆటోలో ప్రయాణిస్తుండగా మోతె మండల కేంద్రములో కేశవపురం అండర్పాస్ దాటుతుండగా ఆర్టీసీ బస్సు ఆటోని ఢీకొనడంతో అక్కడికక్కడే మృత్యువాత పడ్డ సంగతి తెలిసిందే. అయినా అర్థం చేసుకోకుండా మహిళలు ఆటోలపై కూలీకి వెళ్తూ బ్రతుకు భారం అన్నట్లుగా వ్యవహరిస్తు ప్రమాదలను సైతం లెక్క చేయకుండా కూలీలు వెళుతున్నారు. తక్షణమే పోలీస్ అధికారులు పరిమితికి మించి ఆటోలో ప్రయాణిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల ఆశిస్తున్నారు.

## మునగాల మండల జడ్పీటిసిగా నల్లపాటి ప్రమీల-శ్రీనివాస్ కొనసాగుతారు

మొదటి పేజీ తరువాయి...

టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నల్లపాటి ప్రమీల పోటీ చేసి గెలుపొందగా అట్టి గెలుపు చెల్లదంటూ 2019లో హుజూర్నగర్ సీనియర్ సివిల్ కోర్టును దేశిరెడ్డి జ్యోతి ఆశ్రయించి నల్లపాటి ప్రమీల సంబంధించిన పత్రాలను కోర్టులో ఈయగా తెలంగాణ పంచాయతీరాజ్ 2018 చట్ట ప్రకారం 1995 మే 31 తర్వాత ముగ్గురు పిల్లలు ఉండి పోటీ చేయుటకు చట్ట విరుద్ధమంటూ ఆ గెలుపు చెల్లదని ఇటీవల హుజూర్నగర్ కోర్టు ఇచ్చిన తీర్పుకు నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ హైకోర్టులో అపిల్ చేయగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ నుండి పూర్తి వివరాలు వచ్చే వరకు మునగాల మండల జడ్పీటిసి గా నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ కొనసాగుతారని స్టే విధించడం జరిగింది.

## కొత్త తండా ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం



పాలక వీడు, మార్చి7( ప్రజా జ్యోతి ): సూర్యాపేట జిల్లా పాలక వీడు మండలంలోని కొత్త తండా పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవంలో భాగంగా గురువారం రోజున పిల్లలు ఒకరోజు ఉపాధ్యాయులుగా స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు.ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు. ధర్మరాజు మాట్లాడుతూ.. స్వపరిపాలన దినోత్సవం లో విద్యార్థులు తమని తాము పరిపాలించుకుని జ్ఞానం, సాధనాలు కలిగి ఉండేలా ప్రతి అంశం పట్ల అవగాహన పెంచుకోవడమే అని ఉపాధ్యాయుడు దినోత్సవం లో పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో, పాల్గొన్నవారు ఉపాధ్యాయులు, శేఖర్, ఎర్రయ్య తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇరుకు రోడ్డులో ప్రయాణం సాగేదెలా

నడిగూడెం,మార్చి 7, ప్రజా జ్యోతి: ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పాఠశాలలకు వెళ్తున్న సంఘటన మండల కేంద్రం లోని చాకిరాల గ్రామ శివారు లోని సాగర్ ఎడమ కాల్వ దగ్గర నిత్యం కనిపిస్తుంది. మండలం కేంద్రం లోని ప్రైవేట్ పాఠశాలల బస్సు లు, కరివిరాల గ్రామం లోని మోడల్ స్కూల్ కు వెళ్లే ఆర్టీసి బస్సు లలో నిత్యం వందల సంఖ్యలో విద్యార్థుల ప్రయాణం చేస్తుంటారు.సాగర్ ఎడమ కాల్వ బ్రిడ్జి కి ఇరువైపులా 300 మీటర్ల వరకు రోడ్డు ఇరుకుగా ఉండటం తో పాటు మూల మలుపు లు ఉండటం తో ఎదురుగా ఏ వాహనం వచ్చిన రోడ్డు క్రిందకు దిగాల్సిందే అలాంటి సమయం లో డ్రైవర్లు నిర్లక్ష్యం గా వాహనం నడిపితే విద్యార్థుల ప్రాణాలు గాలి లో కలిసి పోవాల్సిందే...గతం లో బ్రిడ్జి సమీపంలోని మూల మలుపు వద్దా వాహనాలు పల్టీ కొట్టి ఎంతో మంది గాయల పాలైన సంఘటన లు కూడా ఉన్నాయి ఇప్పటికైనా ఆర్అండ్ బి అధికారులు స్పందించి ఎలాంటి పెను ప్రమాదాలు జరగకముందే రోడ్డు వెడల్పు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు, వాహన దారులు, ప్రజలు కోరుకుంటున్నారు. అధికారులు స్పందిస్తారా..? పోయే ప్రాణాలు మావి కాదు అనుకోని పట్టించుకోకుంట ఉంటారా చూడాలి మరి..

# పార్లమెంటు ఎన్నికలకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి

**పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి ఓటర్ల సంఖ్య 1500 దాటిన చోట ఆక్సీలరీ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు**

**పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గంలో కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునే వారు ఈ నెల 14 వరకు ఓటరు గా నమోదు చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన**



నల్లగొండ మార్చి 07(ప్రజాజ్యోతి): నల్లగొండ జిల్లాలో రానున్న పార్లమెంటు ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన కోరారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఓటర్ల సంఖ్యకు అనుకూలంగా పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, స్థలం మార్పుల పై సైతం రాజకీయ పక్షాలు పూర్తి సహకారం అందించాలని అన్నారు. గురువారం ఆమె తన ఛాంబర్ లో రానున్న పార్లమెంటు ఎన్నికలలో పోలింగ్ స్టేషన్ల నిర్ధారణ, వరంగల్- ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు అంశాలపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి ఓటర్ల సంఖ్య 1500 దాటిన చోట ఆక్సీలరీ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, అలాగే ఓటరు నివాసానికి పోలింగ్ కేంద్రానికి మధ్య 2 కిలోమీటర్ల కు మించి దూరం ఉన్న చోట పోలింగ్ కేంద్రం స్థలం మార్పు కు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. నల్గొండ జిల్లాలోని 07 నియోజకవర్గాల్లో ప్రస్తుతం 1633 పోలింగ్ స్టేషన్లు ఉండగా, క్షేత్రస్థాయిలో ఈ ఆర్ ఓ లు పరిశీలించిన మీదట 43 ఆక్సీలరీ పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు, అలాగే 36 పోలింగ్ కేంద్రాల స్థలం మార్పుకు ప్రతిపాదించిన దృష్ట్యా ఈ ప్రతిపాదనలు ఎన్నికల సంఘానికి పంపించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రతిని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేయగా, వారు దానిని పరిశీలించి ఆమోదం తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ వరంగల్- ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గంలో కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునే వారు ఈ నెల 14 వరకు ఓటరు గా నమోదు చేసుకోవాలని, ఈ విషయం పై పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కోరారు. అర్హులైన వారు ఈనెల 14లోగా ఓటరుగా నమోదు చేసుకొని ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ కోరారు. అలాగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు గా నమోదు చేసుకునేవారు 2023 నవంబర్ నాటికి డిగ్రీ పూర్తి చేసి 3 సంవత్సరాలు నిండి ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా కార్యదర్శి పోతపాక లింగస్వామి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ మెంబర్ ఎన్ అశోక్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు పుచ్చకాయల నర్సిరెడ్డి, టిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి బి. పిచ్చయ్య,ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, బీఎస్పీ జిల్లా జనరల్ సెక్రెటరీ షేక్ చాంద్ పాషా, స్పెషల్ కలెక్టర్ పులిచింతల ప్రాజెక్టు ఎన్. నటరాజ్ లు పాల్గొన్నారు.

# పంటల్లేవ్.. పనుల్లేవ్...

**-నీళ్లు లేక ఎండుతున్న పంటలు**

**-సాగర్ ఆయకట్టులో గడ్డు పరిస్థితులు**

**-పనుల కోసం ఆంధ్రాకు తరలివెళ్తున్న రైతు కూలీలు**

నిడమనూరు,మార్చి07(ప్రజాజ్యోతి): నాగార్జున సాగర్ ఆయకట్టు పరిధిలోని రైతులు పంటలు నష్టపోయి ఆర్థికంగా చితికిపోతున్నారు. పదేండ్లలో ఎన్నడూ లేని విధంగా గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. యాసంగిలో సాగు చేసిన పంటలు నీళ్లు లేక ఎండిపోతున్నాయి. దాంతో రైతులకు పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేకపోగా రైతు కూలీలకు పనులు లేకుండా పోయాయి. దాంతో ఆంధ్రా, ఇతర ప్రాంతాలకు పనుల కోసం వెళ్లే దుస్థితి దాపురించింది.



### 3వేల ఎకరాల్లో ఎండిన వరి పంటలు

నిడమనూరు మండలంలో యాసంగిలో బోర్లకింద వరి పంటలు వేశారు. పంటలు చేతికొచ్చే సమయానికి భూగర్భ జలాలు అడుగంటి బోర్లు పోయడం లేదు. దాంతో కొంత మంది రైతులు అప్పులు చేసి కొత్తగా బోర్లు వేస్తున్నారు. 400 ఫీట్లు వేసినా నీళ్లు పడటం లేదు. మండలంలోని నిడమనూరు మండలంలోని రాజన్నగూడెం,పార్వతీపురం,సూరేపల్లి, తుమ్మడం, నారమ్మగూడెం,వల్లభాపురం ,వెనిగండ్ల ,ఎర్రబెల్లి , ఎర్రగూడెం,మారుపాక, వెంకటాపురం,ఊట్కూరు పరిసర గ్రామాల్లో పరిస్థితి అధ్వానంగా మారింది. మండలంలో బోర్ల కింద 5వేల ఎకరాలు వరిసాగు చేయగా వెయ్యి ఎకరాలలో మాత్రమే పంట చేతికందే అవకాశం ఉన్నది. వేల రూపాయల పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంటలు ఎండిపోతుంటే రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు. నీళ్లు లేక ఎండిన వరి పంటను చేసేదేమీ లేక పశువుల మేతకు ఇచ్చేస్తున్నారు.వరి పంటలు కూడా ఎండిపోయాయి. బత్తాయి, ఆయిల్ పామ్ తోటలకు నీరులేకపోవడడంతో ట్యాంకర్లతో నీటిని అందించి కాపాడుకుంటున్నారు. ఎండాకాలం ప్రారంభమైయ్యాయి.మార్చిలోనే ఇలా ఉంటే ఏప్రిల్, మే నెలల్లో పరిస్థితి ఎలా ఉంటుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.

### కూలీలుగా మారుతున్న రైతులు

నిడమనూరు మండలంలో పంటలు ఎండిపోవడంతో స్థానికంగా రైతులకు పనులు లేకుండా పోయాయి. దీంతో ఆంధ్రలో పత్తి,మిర్చి పంట ఏరేందుకు కూలీలుగా వెళ్తున్నారు. మండలం నుంచే కాకుండా నిడమనూరు, త్రిపురారం,తిరుమలగిరి(సాగర్),అనుముల,వేములపల్లి, మిర్యాలగూడ, దామచర్ల, పరిసర ప్రాంతాల నుంచి నిత్యం ఆటోలు,డీసీఎంలలో వెళ్తున్నారు. గతంలో వర్షాలు సమయానికి పడి చెరువుల్లో నీరు ఉండటంతో రెండుకార్లు పంటలు మంచిగా పండేవి. రైతులు, రైతు కూలీలకు స్థానికంగానే పనులు ఉండేవి. ప్రస్తుతం కరువు కారణంగా కూలీ కోసం రాష్ట్ర సరిహద్దులు దాటి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొన్నది. గతంలో ఎన్నడూ వెళ్లని రైతులు, కూలీలు నేడు ఆర్థిక పరిస్థితులు బాగాలేక కూలికి వెళ్తున్నట్లు తెలిపారు.

# ఎల్ఆర్ఎస్‌ను రద్దు చేయాలి





## మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేత మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్

హాలియా మార్చి7 (ప్రజా జ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ఖజానా నింపుకోవడం కోసమే ఎల్ఆర్ఎస్ ను తెరపైకి తెచ్చిందని నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు గురువారం హాలియా ప్రధాన సెంటర్ లో ఎల్ఆర్ఎస్ ను రద్దు చేయాలని భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం ప్రధాన సెంటర్ నుంచి మున్సిపాలిటి వరకు బైక్ ర్యాలీ నిర్వహించి మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా భగత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిందని,ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు ప్రజల పక్షాన కొట్లాడటానికి బీఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని తెలిపారు.కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు గ్రామపంచాయతీ లేఅవుట్లను ఉచితంగా రెగ్యులైజ్ చేస్తామని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు.అధికారంలోకి వచ్చిన తర్వాత ఎల్ఆర్ఎస్ కట్టాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం దారుణమన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ప్రజల పక్షాన నిలబడి బీఅర్ఎస్ పార్టీ కొట్లాడుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రామచందర్ నాయక్, జెడ్పి వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు,కేతావత్ భిక్షా నాయక్, కామళ్ళ జానయ్య,పిడిగం నాగయ్య,రవి నాయక్, పట్టణ పార్టీ అధ్యక్షుడు వద్దే సతీష్ రెడ్డి,సురభి రాంబాబు,కౌన్సిలర్ నల్లగొండ సుధాకర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

నాంపల్లి,మార్చి,07(ప్రజా జ్యోతి):మండల పరిధిలోని దేవత్ పల్లి గ్రామంలో గురువారం పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. స్వపరిపాలన దినోత్సవం కార్యక్రమంలో భాగంగా పాఠశాల మండల విద్యాధికారిగా తీమోతి, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ గా ముదిగొండ నిహాంత్, హెడ్ మాస్టర్ గా ముదిగొండ నందిని, ఉపాధ్యాయులుగా వర్షిత, రజిని, వినశ్రీ, లాస్య, శ్వేత, లక్ష్మీ వర్షిత, అటెండర్ గా రంజిత్ మరికొందరు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం విజేతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీను నాయక్, ఉపాధ్యాయులు నాగరాజు విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు స్థానికులు ,తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

నడిగూడెం, మార్చి 7 ,ప్రజా జ్యోతి: మండలం వ్యాప్తంగా మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం మండలంలోని మండల మహిళా సమైక్య కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో తాసిల్దార్ హేమమాలిని పాల్గొని మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు ఈ సందర్భంగా ఏపిఎం రామలక్ష్మి ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు సిహెచ్ రాజ్యం, మండల సమాఖ్య కార్యదర్శి ఎం సరోజనమ్మ , సీసీలు జ్యోతి, సాంబయ్య, వివో లు, మహిళలుపాల్గొన్నారు.



## గరిడేపల్లి ఎస్ -2గా సలిగంటి నరేష్

గరిడేపల్లి మార్చి 07(ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా గరిడేపల్లి ఎస్ఐ -2గా సలిగంటి నరేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు.కాగా ఈయన గతంలో నూతనకల్ స్టేషన్ నుంచి విఆర్ కి బదిలీ అయి విఆర్ నుంచి గరిడేపల్లి ఎస్ఐ -2 గా బదిలీ పై వచ్చారు

## ఈ నెల 11న రాజపేట పట్టణంలో తైబజార్ వేలం పాట

రాజపేట మార్చి: 7(ప్రజా జ్యోతి) రాజపేట మండల కేంద్రము లోని ఈ నెల 11న సోమవారం రోజున గాంధీ చౌరస్తా వద్ద తైబజార్ వేలంపాట వేయబడుతుందని రాజాపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి రేకులపల్లి భాస్కర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ వేలం పాటలో పాల్గొనేవారు ముందుగా 10,000 రూపాయలు డిపాజిట్ చేసి.వేలం పాటలో పాల్గొనాలని ఆయన కోరారు. తై బజారు రేట్లు మాత్రం గ్రామపంచాయతీ నిర్ణయించిన రేట్ల ప్రకారం మాత్రమే వసూలు చేయవలెననీ తెలిపారు.వేలంపాట దక్కించుకున్న వారు పాట అయిన తర్వాత ముందుగా 25% డబ్బులు చెల్లించాలని. మిగతా సగము మూడు నెలల వరకు చెల్లించాలని. మొత్తము ఆరు నెల వరకు చెల్లించవలెనని ఆయన తెలిపారు. ఆరు నెలల వరకు మొత్తం డబ్బులు చెల్లించనిచో అతని కాంట్రాక్టర్ రద్దుచేసి గ్రామపంచాయతీ వసూలు చేసుకోగలరని ఆయన తెలిపారు.

## మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు సన్మానం

మునగాల మార్చి 7 (ప్రజా జ్యోతి): మునగాల మండల కేంద్రంలోనీ రైతు వేదికలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు ఆదేశాల మేరకు మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి నిరుపేద మహిళ నిర్మూలన వారి ఆధ్వర్యంలో మహిళలను శాలువాతో కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మునగాల ఎంపిటిసి లు ఉప్పుల రజిత జానకి రెడ్డి కాసర్ల కల్పనా బోస్ ఎపిఓ నరేష్, ఎమ్మార్వో వి ఆంజనేయులు, ఎంపీడీవో కే రమేష్ దీన్ దయాల్, మండల సమైక్య మహిళా అధ్యక్షురాలు మరియు ఇతర గ్రామాల మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.



## మహాశివరాత్రి శుభాకాంక్షలు

వేమన్ రెడ్డి కొండమల్లేపల్లి
మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



కొండమల్లేపల్లి మార్చి 7 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండల ప్రజలకు కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా సుఖ, సంతోషాలతో జీవించేలా దీవించాలని మహాశివుడిని ప్రార్థిస్తున్నానని, ప్రజలు ఆయురారోగ్యంతో నిండు నూరేళ్లు సుఖ సంతోషంగా ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నానని ఒక ప్రకటనలో తెలిపారు.

## బాశెబోయిన రమేష్‌కు డాక్టరేట్



నాగారం,మార్చి 7, ప్రజా జ్యోతి. నాగారం మండల పరిధి లోని నాగారం బంగ్లా గ్రామానికి చెందిన బాశెబోయిన రమేశ్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జంతు శాస్త్రం విభాగంలో పి హెచ్ డి పూర్తి చేసి డాక్టరేట్ పొందారు. ఉష్ణ మండల ప్రాంత దేశాలలో ప్రజలకు ప్రాణాంతక మైన డెంగ్యూ వ్యాధి వ్యాప్తి కారక దోమలను నివారించటానికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించటానికి జంతు శాస్త్ర విభాగం ప్రొఫెసర్ వి. వనితా దాస్ అధ్వర్యంలో పనిచేసి పి హెచ్ డి పట్టా పొందారు .వీరు వ్రాసిన సిద్ధాంత గ్రంథం వివిధ అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురించ బడింది. ఆయన విద్యాభ్యాసం ఒకటి నుండి పది తరగతి వరకు నాగారం ప్రభుత్వ పాఠశాల లో ఇంటర్మీడియట్ అరవపల్లి ప్రైవేట్ జూనియర్ కళాశాలలోడిగ్రీ సూర్య పేట ప్రైవేట్ కళాశాలలో లో, హైదరాబాద్ నిజాం కళాశాల లో జంతు శాస్త్ర లో పి జి పూర్తి చేశారు. జాతీయ ఆరోగ్య మిషన్ వ్యాధి నియత్రణ కార్యక్రమం లో సలహాదారుడిగా ఢిల్లీ లో శిక్షణ పొంది, ఛత్తీస్ ఘడ్ మరియు ఝార□ండ్ రాష్ట్రాల లోని ఆదివాసీ ప్రాంతాలలో సేవలు అందించారు. వీరి తల్లదండ్రులు శ్రీమతి శ్రీ బాశె బోయిన లక్ష్మమ్మ నర్సయ్య దంపతులు నాగారం, వర్ధమానుకోట పాఠశాల లో అటెండర్ గా పని చేసి ఇటీవల పదవీ విరమణ పొందారు.ఆయన సతీమణి సుధారాణి చాడ ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయిని గా పనిచేస్తున్నారు. డాక్టరేట్ అవార్డు పొందిన సందర్భంగా స్నేహితులు, కుటుంబ సభ్యులు మరియు గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు.

## భువనగిరి పార్లమెంటరీ టికెట్ చెవిటి వెంకన్న యాదవ్‌కి ఇవ్వాలి



నాగారం, మార్చి 07, ప్రజా జ్యోతి. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ చెవిటి వెంకన్న యాదవ్ కి ఇవ్వాలని మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పంది శ్రీనివాస్ అన్నారు గురువారం నాగారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా ఎన్నో ఆటుపోటులు ఎదుర్కొని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని కాపాడుకుంటూ వచ్చిన బహుజన బిడ్డ చెవిటి వెంకన్న యాదవ్ కి ఇవ్వాలని అధిష్టానానికి విజ్ఞప్తి చేస్తున్నాను బహుజన బిడ్డ చెవిటి వెంకన్న యాదవ్ కి భువనగిరి పార్లమెంట్ టికెట్ ఇచ్చినట్లయితే బహుజనులు అందరూ కలిసి భారీ మెజార్టీతో గెలిపిస్తారని సూచించారు.



## సహజ సిద్ధ పద్ధతులతో సమీకృత వ్యవసాయం

నడిగూడెం, మార్చి 7 ,ప్రజా జ్యోతి: సహజ సిద్ధ పద్ధతులతో సమీకృత వ్యవసాయం చేయవచ్చని ఆదర్శ రైతు వాసికర్ల శేషుకుమార్ అన్నారు. గురువారం నడిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం లో సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం పై నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రతి రైతు తక్కువ భూమిలో ఎక్కువ పంటలు సాగు చేసి నిత్యం ఆదాయం పొందవచన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ సభ్యుడు గుండు శ్రీనివాస్, రైతులు పందిరి వెంకటరెడ్డి, ఎలక రాంరెడ్డి, షేక్. జానీ, ఎలక వెంకటరెడ్డి, లక్ష్మణ్ పాల్గొన్నారు.



## దేశ ఖ్యాతిలో మహిళా పాత్ర కీలకం

**డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి**

అనంతగిరి మార్చి 7(ప్రజా జ్యోతి) దేశ ఖ్యాతిలో మహిళా పాత్ర కీలకమని అసంక్రమిత తుల వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి కొనియాడారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వైద్యులకు,ఆరోగ్య సిబ్బందికి ఆయన చేతుల మీదుగా ప్రశంస పత్రాలు మొమెంటోలు అందజేసి మాట్లాడారు. మహిళలు అన్ని రంగాలలో తమ ప్రతిభను చాటుకుంటున్నారని అన్నారు.కుటుంబానికి తమ వంతు పాత్ర పోషిస్తూనే, సమాజానికి కూడా ఎంతో మేలు చేసే విధంగా పనిచేస్తూ ఉత్తమ మహిలమనులుగా ఎదుగుతున్నారన్నారు.ఎందరో మహిళలు నేటి రోజుల్లో తమ కర్తవ్యాన్ని నిర్వహిస్తూ ఆదర్శవంతంగా నిలుస్తున్నారని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ లో పనిచేసే ఉద్యోగులు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి చేరవేయాలని అన్నారు. అనంతరం కేకును కోసి ఒకరికొకరు పంచుకున్నారు. అనంతరం డాక్టర్ లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ మహిళగా పుట్టడం ఒక వరమని మహిళా వైద్యురాలిగా సేవలు చేయడానికి ఆరోగ్య మహిళ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. అన్ని రంగాల్లో మహిళలు ముందుం డాలని అప్పుడే అభివృద్ధి సాధించినట్లు అన్నారు. అర్థ సగభాగమైన మహిళలు సమానత్వం కోసం మగవారితో పోటీపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీప్రసన్న,పల్లె దవాఖానా వైద్యులు డాక్టర్ హరినాథ్,రత్న మేరీ,శైలజ,మహేష్,కళావతి,విజయ్ కుమార్,కృష్ణమూర్తి,శ్రీదేవి, విజయ,మహేశ్వరి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఇండ్లు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు....**

నడిగూడెం, మార్చి 7, ప్రజా జ్యోతి: నడిగూడెం ఇండ్లు లేని పేదలందరికీ 150 గజాల ఇంటి స్థల%శీ% ఒక్కొక్క కుటుంబానికి ఇచ్చి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇస్తానన్న 5 లక్షల రూపాయలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని రామాపురం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో గత పది పదిహేను సంవత్సరాల నుండి ఏ ఒక్క పేద కుటుంబానికి గత ప్రభుత్వాలు ఇంటి స్థలాలు ఇవ్వలేదని అనేకమంది పేదలు ఇల్లు ఇళ్ల స్థలాలు లేక అద్దె ఇండ్లలో ఉండి అద్దెలు చెల్లించలేక అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉన్నదని అన్నారు. మరోపక్క ఒకే ఇంట్లో రెండు మూడు కుటుంబాలు కాపురాలు చేయడం వల్ల అనేక సమస్యలుఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం జిల్లాలో ఉన్న ప్రభుత్వ భూములు అన్నింటిని ఇల్లు లేనిపేదలందరికీ ఇంటి స్థలాలుగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. నడిగూడెం మండల %శీ%లో ప్రభుత్వ భూములు ఉన్నాయని వాటన్నింటి పేదలకు ఇండ్ల స్థలాలుగా పంపిణీ చేయాలని అన్నారు. పేదలు,వ్యవసాయ కూలీలు నివసిస్తున్న నివాస ప్రాంతాలలో మౌలిక సమస్యలైనా డ్రైనేజీ, మంచినీరు, విద్యుత్తు,సి.సి రోడ్లు లాంటి సమస్యలన్నింటినీ ప్రత్యేకమైన నిధులు కేటాయించి అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి సూచించారు. రానున్న కాలంలో ఇళ్ల స్థలాల కోసం, ఉపాధి హామీ చట్ట పరిరక్షణ కోసం సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలోతెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పులుసు సత్యం సోమపంగా జానయ్య, ఆరే రామకృష్ణారెడ్డితదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డు భూములు కబ్జా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి





**ఎండి జహంగీర్ ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు**

భువనగిరి,మార్చ్ 7 (ప్రజా జ్యోతి,) గురువారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా వక్ఫ్ భూముల ,పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు ముస్లిం,మైనార్టీలు జిల్లా వ్యాప్తంగా ఉన్న వక్ఫ్ బోర్డు భూములను, రక్షించడంలో అధికారుల నిర్లక్ష్యాన్ని,నిరసిస్తూ పెద్ద ఎత్తున సామూహిక నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి జహంగీర్ పాల్గొని మాట్లా డుతూ,జిల్లాలో వేలాది ఎకరాల వక్ఫ్,బోర్డ్ భూమి అన్యాకాంతం అవుతుందని దీనిని కాపాడవలసిన జిల్లా యంత్రాంగం,నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని,ఈ బాధ్యత కలిగినటువంటి వక్ఫ్ బోర్డు అధికారులు,సైతం లంచాలకు మరిగి కోట్లాది,రూపాయలు విలువ కలిగిన పేద ప్రజల భూమిని,కబ్జాదారులకు చేస్తున్నారని అన్నారు. జిల్లా ప్రభుత్వ యంత్రాంగం ఇప్పటికైనా వెంటనే స్పందించి జిల్లాలో,ఉన్న వక్ఫ్ భూములపై సర్వే,నిర్వహించాలని ఎక్కడైతే వక్ఫ్ భూములు ఉన్నాయో వాటికి,హద్దురాలు ఏర్పాటు చేసి ఫెన్సింగ్ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.అలాగే చౌటుప్పల్ భువనగిరి,పట్టణం లో కోట్ల రూపాయలు విలువ గల భూములు,కబ్జాలు కాకుండ ఆపాలని డిమాండ్ చేసారు. జిల్లా వేదిక కన్వీనర్ ఎంఏ ఇక్బాల్ కో కన్వీనర్ షేక్ హమీద్ పాషా లుమాట్లాడుతూ జిల్లాలో,ఎక్కడ భూములు కబ్జాలు జరిగిన అధికారులకు ఎంత మొర పెట్టుకున్నప్పటికీ స్థానికంగా,ఉన్నటువంటి రెవిన్యూ,పోలీసు మున్సి పాలిటీ అధికారులు పూర్తిగా,నిర్లక్ష్యం వహిస్తు న్నారని దీనిపై ప్రత్యేక బాధ్యత కలిగినటువంటి వక్ఫ్ బోర్డ్ అధికారులు సైతం స్పం దించడం,లేదని కబ్జాలు జరిగినట్లు వారికి సమాచారం ఇస్తే వచ్చి,కబ్జాదారులతో మిలాఖాత్,అయి లక్షలాది రూపాయలు లంచాలకు అలవాటు పడిపోయారని వారన్నారు.ఈ భూమిని కాపాడవలసిన ప్రధాన బాధ్యత కలిగినటువంటి తహసీ ల్దారులు తమకు ఏవి పట్టనట్లుగా, వ్యవహరి స్తున్నారని తద్వారా వందలాది సంవత్సరాలుగా ఉన్న ముస్లిం సమాజ ఆస్తి కర్పూరం లా కరిగిపోతుందని వారు ఆవేదన వెలిబుచ్చారు.ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా వక్ఫ్ ప్రొటెక్షన్ కమెటీ అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్ విశిష్ట అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భువనగిరి పట్టణం నడిబొడ్డున కోట్లు,విలువ చేసే వక్ఫ్ బోర్డు భూమి అన్యాక్రాంతం అవుతుందని వాటిని కాపాడాలని,అక్రమ నిర్మాణాలు జరిగే చోట వెళితే దాడులకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.ఇకనైనా వక్ఫ్ బోర్డు సీఈఓ,చైర్మన్,ఇన్స్పెక్టర్ స్పందించి కోట్లు విలువైన భూమిని కాపాడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో కల్లూరి మల్లేశం, కొండమడుగు నర్సింహ,ఎస్కే,లతీఫ్,ఎండి గౌస్ ఎండి పాషా, ఎండి, యూసుఫ్,ఎండి మజార్, ఎండి,అజ్మత్ పాషా ఎండి, మథిన్,ఎండి మక్బూల్ షేక్ ఉమర్,ఎండి ఇబ్రహీం ఎండి అహ్మద్,ఎండి జలాల్ అబ్దుల్ రెహమాన్,బండారు నరసింహ దయ్యాల నరసింహ వనం రాజు,ఎండి రషీద్,రహీం ఖాన్,ఇమామ్,పాషా తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 2 గ్రూప్ 3 ఖాళీలను పెంచండి

**కోదాడ కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి బెల్లంకొండ నవీన్.**

నడిగూడెం, మార్చి 7, ప్రజా జ్యోతి: గ్రూప్ 2 గ్రూప్ 3 పోస్టులను పెంచకుండా పరీక్ష తేదీలను మాత్రమే ప్రకటించడం సరికాదని బెల్లంకొండ నవీన్ అన్నారు. గురువారం రోజు పాత్రికేయులతో మాట్లాడుతూ పోస్టులు పెంపు కోసం లక్షలాదిమంది నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారని తెలిపారు రెండు ఎండ్లుగా నోటిఫికేషన్లు లేవని కొత్త ప్రభుత్వంలో కూడా గత కేసిఆర్ సర్కార్ ఇచ్చిన నోటిఫికేషన్ 2022లో ప్రకటించిన పోస్టులు వేయటం ఎంతవరకు సమంజసం అని నవీన్ ప్రశ్నించారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రూప్2,3 పోస్టులు పెంచమని సీఎం రేవంత్ గతంలో హామీ ఇచ్చారని గుర్తు చేశారు ఏడాదిలోపు 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పడంతో లక్షలాదిమంది నిరుద్యోగులు లైబ్రరీ స్టడీ రూమ్ లకు పరిమితం అయ్యారని పేర్కొన్నారు తీరా పాత నోటిఫికేషన్ ప్రకారం పరీక్ష తేదీలను ప్రకటించడం బాధాకరమని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి గ్రూప్ 2 పోస్టులు 2000 గ్రూప్ 3 పోస్టులు 3000 కు పెంచాలని కోరారు.



# ఎల్ఆర్ఎస్ ప్రక్రియను నిరంతరం కొనసాగించాలి

## సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్




సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 07(ప్రజాజ్యోతి):రాష్ట్ర ప్రభుత్వం ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియను నిరంతరం కొనసాగించాలని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ కోరారు.గురువారం జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.ఎల్ ఆర్ ఎస్ కోసం అప్లికేషన్ చేసుకున్న వారికి మార్చి 31 లోపు ఎల్ఆర్ఎస్ కట్టుకోవాలని ప్రభుత్వం కట్ ఆఫ్ డేటు నిర్ణయించడం సరికాదన్నారు.ఒక్కోసారి సర్వర్లు కూడా సరిగా పని చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు.మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రత్యేక సిబ్బందిని నియమించి ఎల్ ఆర్ ఎస్ ప్రక్రియ ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలనీ అన్నారు.ఎల్ ఆర్ ఎస్ లో 2020సంవత్సరంలో ఫ్లాట్లకు 1000 రూపాయలు కట్టినవే మున్సిపాలిటీలో తీసుకుంటున్నాయి కానీ 10000 రూపాయలు,వ్యవసాయ అగ్రికల్చర్ వెంచర్లకు ప్లాట్లకు గతంలో మీసేవ ద్వారా పదివేల రూపాయలు కట్టి ఉన్నా కానీ 10,000 కట్టింది ఎల్ ఆర్ ఎస్ తీసుకోవట్లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని ఎల్ ఆర్ ఎస్ కట్టిన ప్రతి ఒక్కరి కి రెగ్యులర్ చేసి ప్రొసీడింగ్స్ లెటర్స్ ఇవ్వడంతో పాటు 2021-22 లో కూడా అనధికార లేఔట్లకు ప్లాట్లకు దరఖాస్తు చేసుకునేందుకు కొత్తవారికి కూడా ఎల్ అర్ ఎస్ అప్లికేషన్ ఫీజు కట్టుకునేందుకు క్రమబద్ధకరించే అప్లికేషన్లకు నూతన మార్గదర్శకాలు విడుదల చేయాలనీ విజ్ఞప్తి చేశారు.ఒక ఎకరం లోపు నాలా కన్వర్షన్ కింద రిజిస్ట్రేషన్ అయ్యేటట్టు మార్గదర్శకాలు విడుదల చేయాలనీ అన్నారు.మున్సిపాలిటీ,గ్రామ పంచాయతీ కార్యాలయంలో గత పది,పదిహేను సంవత్సరాల నుంచి సాదా బైనామా కాగితాల ద్వారా కొనుగోలు చేసిన ఇళ్ల స్థలాలు ఇల్లు నిర్మించుకున్న వారికి అధికారులు డబ్బులు తీసుకొని ఇంటి పన్ను రసీదు ఇచ్చి ఇంటి నెంబర్ కూడా ఇచ్చి కేటాయించి ఇప్పుడు రికార్డ్లో లేదని చెబుతున్నారనీ ఒకసారి ఇచ్చిన నెంబర్ మళ్ళీ ఇంటి పన్ను కట్టుకొని అదే నెంబరు ప్రజలకు ఇవ్వాలనీ కోరారు.అధికారులు రికార్డులు రాసుకోకుండా ఆన్లైన్ చేయకుండా వేల రూపాయలు ప్రజల సొమ్ము కాజేసిన మున్సిపాలిటీ,గ్రామపంచాయతీ అధికారులపై కలెక్టర్ చర్య తీసుకోవాలనీ అన్నారు.అదే ఇంటి నెంబర్ను ఇవ్వమని అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెప్పిన అధికారులు ప్రజెంట్ ఓల్డర్ అని గతంలో ఇంటి నెంబర్ ఇచ్చిన అధికారులు ఇప్పుడు ఇంటి నెంబరు ఇవ్వకుండా పేరు లేకుండా ఇంటి నెంబర్ ఇస్తున్నారు అలా ఇవ్వడం వల్ల రిజిస్ట్రేషన్లు ఆగిపోతున్నదనీ తమ బిడ్డల భవిష్యత్తు అందాకారంగా అవుతున్నదనీ అన్నారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ జిల్లా గౌరవ సలహాదారు దేవత కిషన్ నాయక్ పట్టణ గౌరవ సలహాదారుడు మాదిరెడ్డి గోపాల్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి జిల్లా కోశాధికారి పాల సైదులు అయితే గాని మల్లయ్య గౌడ్ ఎలుగురి రమా కిరణ్ గౌడ్ ఆకుల మారయ్య గౌడ్ బొమ్మగాని ఎంకన్న గౌడ్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి మాధవరెడ్డి జీవితం స్ఫూర్తిదాయకం

## ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి ఘనంగా మాధవరెడ్డి వర్ధంతి వేడుకలు



భూదాన్ పోచంపల్లి, మార్చ్ 07 (ప్రజాజ్యోతి) నేటి తరానికి మాజీ మంత్రి మాధవరెడ్డి జీవితం స్ఫూర్తిదాయకం అని ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి అన్నారు. భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలో మాజీ మంత్రి మాధవ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని ఎలిమినేటి యువసేన రాష్ట్ర కన్వీనర్ ముత్యాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్తగూడెం మార్గ్ పద్మనగర్ మాధవరెడ్డి చౌరస్తా లోని మాధవరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భువనగరి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి మహనీయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి శ్రీనివాస్ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్ వైస్ చైర్మన్ బత్క లింగస్వామి యాదవ్ సింగిల్ విండో చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి బిఅరెస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి నర్సింహారెడ్డి మాజీ రైతు సమన్వయ సమితి కన్వీనర్ రావుల శేఖర్ రెడ్డి కౌన్సిలర్ సామల మల్లారెడ్డి బిఅరెస్ నాయకులు బత్తుల శ్రీశైలం గౌడ్ గునిగంటి మల్లేష్ గౌడ్ నోముల మాధవరెడ్డి సీత శ్రావణ్ చింతకింది కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు ఎలక్ట్రానిక్ వస్తువుల బహుకరణ



చౌటుప్పల్ మార్చి 7 ( ప్రజా జ్యోతి ) చదువుతోపాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకోవాలని అల్లపురం తాజా మాజీ సర్పంచ్ కొలను శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శ్రీశ్రీశ్రీ సరళ మైసమ్మ దేవాలయం చైర్మన్ ఆర్ద వెంకట్ రెడ్డి సహకారం తో అందించిన రూ.1లక్ష విలువచేసే ఆడియో సౌండ్ సిస్టమ్ మరియు కంప్యూటర్ సిస్టం లను వరకాంతం మహిపాల్ రెడ్డి కొలను మాధవ రెడ్డి సింగి రెడ్డి మహిపాల్ రెడ్డి లతో కలిసి కొలను శ్రీనివాస్ రెడ్డి గురువారం పాఠశాల ఉపాధ్యాయులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల విద్యాభివృద్ధికి ఆర్ద వెంకట్ రెడ్డి అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. ఆడియో సౌండ్, కంప్యూటర్ సిస్టంలు అందజేసిన అర్ధ వెంక రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# యువత చదువుతో పాటు క్రీడా రంగాల్లో రాణించాలి



నాంపల్లి, మార్చి ,07(ప్రజా జ్యోతి):మండలంలోని పెద్దాపురం గ్రామానికి చెందిన కోరే మహేష్ జ్ఞాపకార్థంగా క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యువతకు వడ్డేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ కాటిక మహేష్ తన వంతు సహాయంగా క్రికెట్ క్రీడాకారులకు టీ షేట్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసనికి, శారీరక ఆరోగ్యానికి దోహదపడుతున్నాయని యువత చదువుతో పాటు క్రీడా రంగాల్లో రాణించాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గొల్ల బోయిన బిక్షం, యువత, క్రీడాకారులు, స్థానికులు ఉన్నారు..



## సీసీ కెమెరాల ఏర్పాటుకు పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం

### 1981- 82 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థులు.

మునగాల మార్చి 7 (ప్రజా జ్యోతి): 1981- 82 విద్యా సంవత్సరం నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మునగాలలో పదవ తరగతి విద్యనభ్యసించినటువంటి పూర్వ విద్యార్థులు పాఠశాలకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయు నిమిత్తం 10,000 విరాళంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ డి సీతారామరాజు గారికి అందించనైనది. ఇట్టి కార్యక్రమంలో పూర్వ విద్యార్థులైనటువంటి నల్లపాటి శ్రీనివాస్, ఎర్ర అంజన్ రెడ్డి, కర్నాటి సుధాకర్, గాడిపర్తి ఉమామహేశ్వరరావు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి సీతారామరాజు, ఎస్కే ఫాతిమా, వి గోవర్ధన్, వై జ్యోతి, ఎస్కే జాఫర్, విద్యా భవాని, నాగమణి, వై వి నారాయణరెడ్డి, రాజేంద్రప్రసాద్, పద్మ, ఉషా రాణి గార్లు పాల్గొన్నారు



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

సంస్థాన్ నారాయణపురం, మార్చి 07, (ప్రజాజ్యోతి) : గట్టుప్పల మండలం సేరిగూడ గ్రామానికి చెందిన పంకర్ల సావిత్రమ్మకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంజూరు చేయించిన 2 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గురువారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నామా జగన్నాథం, గోడట్టి సురేష్, యాదగిరి రెడ్డి , గోడట్టి శ్రీనివాస్, బొడ్డు జగన్, నారయ్య, వెంకటయ్య, మల్లేష్, లింగయ్య, యాదయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 29,30,31వ తేదీలలో కంట మహేశ్వరస్వామి కల్యాణం

మోతె మార్చి 7( ప్రజా జ్యోతి): మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్ గ్రామంలో గౌడ కులస్తులు అందరు నూతన ఆలయాన్ని నిర్మించుకున్నారు..ఈ నెల 29,30 31 వ తేదీలలో శ్రీ కంటమహేశ్వర -సురంభ దేవిల కల్యాణం నిర్వహిస్తున్నట్టు ఆ గ్రామ గౌడ కులస్తులు చెప్పారు.. అనంతరం గ్రామంలో నూతనంగా జరుగుతున్న ఈ కార్యక్రమానికి అన్ని గ్రామాల ప్రజలు సహకరించాలని. గ్రామంలో శాంతియుతంగా ఈ కల్యాణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గౌడ పెద్దలు అన్నారు .ఈ కార్యక్రమంలో దూషర్ల సోమయ్య,బట్టిపల్లి నాగమల్లయ్య, కొల రవి,దుషర్ల ప్రకాశం, బత్తిని రాములు, బొడ్డు వెంకట్, కారింగుల సైదులు, జనయ్య,లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు..



## రాజపేట మండలంలో సిసి రోడ్లను ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల

రాజాపేట మార్చి 7 (ప్రజా జ్యోతి) రాజాపేట మండలంలోని పుట్టగూడెం, నరసాపురం, రాజాపేట గ్రామాలలో సిసి రోడ్లను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించారు. గురువారం సిసి రోడ్ల ప్రారంభించిన అనంతరం ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో తాను ముందుంటానని, ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలని మిగతా సమయంలో కేవలం అభివృద్ధి పైనే దృష్టి సారిస్తానని ఆయన చెప్పారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు డప్పు చప్పులతో స్వాగతం పలికి బీర్ల ఐలయ్యను ఘనంగా సన్మానించారు. రాజపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజు, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, రాజపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, నమిల అధ్యక్షులు బత్తిని సుధాకర్, రాంజీ నాయక్, విఠల్ నాయక్, రైతు సమన్వయ సమితి మండల శాఖ అధ్యక్షులు గౌటి లక్ష్మణ్, నమిల కేదారి, మేడిశెట్టి సురేందర్, జడ్పిటిసి చామకూర గోపాల్, బొడ్డుల నగేష్, నాగిర్తి రాజిరెడ్డి, గోలనకొండ బిక్షపతి, రాజపేట మండల యువజన విభాగం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇంజా నరేష్ కుమార్ తదితరులు ఉన్నారు.




### బిజెపిని మరింత

## బలోపేతం చేయాలి

**బిజెపి నూతన కమిటీ ఎన్నిక**

**బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్**

భూదాన్ పోచంపల్లి, మార్చ్ 07 (ప్రజాజ్యోతి) పట్టణాల్లో గ్రామాల్లో బిజెపి పార్టీని మరింత బలోపేతం చేయాలి అని యాదాద్రి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ కోరారు. భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పోచంపల్లి మున్సిపల్ అధ్యక్షులుగా దబ్బికార్ సాహెబ్ మండల అధ్యక్షులుగా రాజు యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమే దేశానికి రక్ష అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏన్నం శివకుమార్ చింతల రామకృష్ణ కొంతం శంకర్ గౌడ్ కేసరం కృష్ణారెడ్డి బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## టిపిఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు

అడ్డగూడూరు మార్చి 7ప్రజా జ్యోతి న్యూస్: అడ్డగూడూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆవరణంలో టీపీఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది మండల టిపిఎస్ఎఫ్ ప్రెసిడెంట్ కృష్ణయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో 10 మంది పంచాయతీ కార్యదర్శులు సభ్యత్వం కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. కృష్ణయ్య మాట్లాడుతూ వివిధ గ్రామాల కార్యదర్శులు అందరూ సభ్యత్వంలో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

# నిమిషం నిబంధన తుంగల తొక్కిన సీఎస్ అధికారి సునీత

**నిమిషం ఆలస్యమైనా అనుమతించని కళాశాల యాజమాన్యం..**

**విద్యార్థుల జీవితాలతో చెలగాటం...**

**దేవరకొండ గర్ల్స్ కాలేజ్ సిఎస్ సునీత ను సస్పెండ్ చేయాలి...**

**యు ఎస్ ఎఫ్ ఐ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ సొభన్...**




దేవరకొండ మార్చి 7 (ప్రజా జ్యోతి) ప్రభుత్వం అధికారికంగా నిమిషం నిబంధనలు ఎత్తేసి ఐదు నిమిషాల వరకు పెంచడం జరిగింది కానీ దేవరకొండ బాలికల జూనియర్ కళాశాలలో ప్రభుత్వ నిబంధనలు పనిచేయమంటూ సీఎస్ సునీత విద్యార్థులపై నిర్లక్ష్యంగా వ్యవహరించారు విద్యార్థి ఆలస్యం అవుతుందని చెప్పినప్పటికీ లోపలికి అనుమతించలేదు వెంటనే విద్యార్థి పేరెంట్స్ కి సమాచారం ఇవ్వడంతో విద్యార్థి పేరెంట్స్ విద్యార్థి సంఘాలు నాయకులు వచ్చి సి ఎస్ ను ని నిలదీశారు విద్యార్థులు సమయానికి వచ్చినప్పటికీ గేటు తీయకుండా లోనికి అనుమతించలేదు మళ్లీ అయిదు నిమిషాల తర్వాత వచ్చిన విద్యార్థుల పేరెంట్స్ పై విరుచుకుపడ్డారు విద్యార్థులను మందలించి ఇక్కడి నుంచి మీరు వెళ్లిపోవాలి లేకుంటే మీ మీద పోలీస్ కంప్లైంట్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు అక్కడ ఉన్నటువంటి విద్యార్థి సంఘం నాయకుడు యు ఎస్ ఎఫ్ ఐ పట్టణ అధ్యక్షులు మొహమ్మదు సొభన్ మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నటువంటి సి ఎస్ ను తక్షణం మే సస్పెండ్ చేయాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా తన ఇష్టానుసారంగా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న విద్యాశాఖ అధికారులు కనీసం పట్టించుకునే స్థితిలో లేరు అని వాపోయారు. విద్యార్థులకు న్యాయం చేయాలంటూ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు లేనిపక్షాన విద్యాశాఖ అధికారుల మీద జిల్లావ్యాప్తంగా ఆందోళనకు పిలుపునిస్తామని హెచ్చరించారు.

### వ్యాపార సముదాయాలను

# ప్రారంభించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.**

**షాదీ ముబారక్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే.**



ఆలేరు, మార్చి 7, (ప్రజాజ్యోతి): ఆలేరు మార్కెట్ కమిటీ ఆవరణలో నిర్మించిన వ్యాపార, వాణిజ్య సముదాయాలను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. గురువారం ఆలేరు పట్టణంలోని మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్మించిన నూతన షాపింగ్ కాంప్లెక్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలేరు పట్టణంలో బైపాస్ రోడ్డు నిర్మాణంతో వ్యాపారాలు మందగించిన నేపథ్యంలో బైపాస్ రోడ్డు సమీపంలో నేర్పించిన నూతన వాణిజ్య సముదాయాలను వ్యాపారులు వినియోగించుకోవాలని అన్నారు. గత ఎన్నికలలో భాగంగా ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తున్నట్లు, త్వరలో అధికారికంగా ప్రకటన చేయించేందుకు ముఖ్యమంత్రిని కలిసి ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తానని అన్నారు. ఇది రైతు ప్రభుత్వమని రైతు బంధం, రైతు రుణమాఫీ, పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడమే రేవంత్ రెడ్డి ప్రధాన లక్ష్యమన్ రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రికి కృతజ్ఞతలని అన్నారు. ఈ సందర్భంగా షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటరాజు, పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్, వెంకట్ రెడ్డి, చింతలపని శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ తదితరులు ఉన్నారు.

### నర్సాపురంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం

## ప్రభుత్వ విప్‌కు వినతి



రాజాపేట మార్చి 7 (ప్రజా జ్యోతి) రాజాపేట మండలం నర్సాపూర్ గ్రామంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గురువారం సీసీ రోడ్స్ ని ప్రారంభించారు,బి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే కి నర్సిపురం గ్రామానికి చెందిన రంగల్ల అమరేందర్ నర్సాపూర్ గ్రామంలో ఎస్సి కమ్యూనిటీ హాల్ కొరకు వినతి పత్రం అందజేసారు.అలాగే గ్రామంలో లో కాలనీలలో నీటి కొరత ఎక్కువగా ఉన్నదని తెలిపారు. దీనికి ఎమ్మెల్యే ఈ సమస్య ను త్వరగా పరిష్కారం చూపాలని స్థానిక అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో నరపాక కర్ణాకర్, దుబ్బసి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజపేట మండల అర్చక సంఘం అధ్యక్షులుగా శంకు భద్రప్ప



రాజపేట మార్చి 7 (ప్రజా జ్యోతి) రాజపేట మండల ధూప దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులుగా చల్లూరు శ్రీశ్రీశ్రీ శివ శంకర పార్వతి దేవాలయం అర్చక స్వాములు శంకు భద్రప్ప ను ఎన్నుకున్నారు. గురువారం ఇట్టి విషయాన్ని శంకు భద్రప్ప విలేకరులకు తెలియజేశారు. ఉపాధ్యక్షులుగా తిరునహరి వెంకటేశం, కార్యదర్శిగా పెంట సత్యనారాయణ, కోశాధికారిగా కోరుకొప్పుల పాండురంగ స్వామి లు ఎన్నికైనట్లు చెప్పారు. ఎన్నిక సమయంలో వైరాగ్యం చంద్రశేఖర్, బొమ్మ కిషోర్, టి. వల్లూరి వెంకట భాస్కర్, చెడదీపు కృష్ణ, ఏలే విఠల్ తదితరులు ఉన్నారు.



## మహిళ అబల కాదు సబల

గరిడేపల్లి మార్చి 07(ప్రజా జ్యోతి): మహిళ అబల కాదు సబల అని ఎంపీడీఓ వనజ అన్నారు. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిషత్ కార్యాలయం లో గురువారం మహిళా దినోత్సవం పురస్కరించుకొని మండల అభివృద్ధి అధికారి కే వనజ సమక్షంలో మండల పరిషత్ మహిళా సిబ్బందికి, ఉపాధి హామీ మహిళా సిబ్బందికి,గరిడేపల్లి సంఘబంధం కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి,గ్రామపంచాయతీలో పనిచేయుచున్న మహిళా సిబ్బందికి తదితరులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది,గరిడేపల్లి పంచాయతీ కార్యదర్శి ,ఉపాధి హామీ సిబ్బంది,సంఘ బంధం సిబ్బంది,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెంటనే బహిరంగపరచాలి

**ఎస్ బి ఐ బ్యాంక్ ముందు ధర్నా.**

**ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి.**

సూర్యాపేట ప్రతినిధి మార్చి 07(ప్రజాజ్యోతి):కార్పొరేట్ కంపెనీలు రాజకీయ పార్టీలకు ఇచ్చే విరాళల్లో గోప్యతను పాటించే ఎలక్ట్రోల్ బాండ్ల వివరాల్లో ప్రధాని నరేంద్ర మోడీ వేలకోట్ల దుర్వినియోగానికి పాల్పడి నల్లధనాన్ని దాచిపెట్టేందుకు ఎస్బిఐ ని వాడుకుంటున్నాడని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు.ఎఐసిసి,పిసిసి పిలుపుమేరకు ఎలక్టరోల్ బాండ్ల వివరాలను బహిరంగపరచాలని డిమాండ్ చేస్తూ గురువారం స్థానిక ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ ఎదుట మహా ధర్నా నిర్వహించి మాట్లాడారు.గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉండగా సోనియాగాంధీ ఆర్టీఐ చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు.ఎలక్ట్రోల్ బాండ్ లకు ప్రాథమిక లబ్ధిదారుగా ఉన్న ఎస్బిఐ ని కార్పొరేట్ సంస్థల విరాళాలను ప్రజలకు చెప్పాలని న్యాయవాది ప్రశాంత్ భూషణ్ సుప్రీంకోర్టులో కేసు వేయడం జరిగిందన్నారు.మార్చి 6 వరకు వివరాలు తెలపాలని ఎస్బిఐని సుప్రీంకోర్టు ఆదేశించగా వివరాలు తెలుపకపోగా మళ్లీ గడువు కోరుతుందన్నారు.ఎలక్ట్రోల్ బాండ్ల ద్వారా వేలకోట్ల విరాళాలు వచ్చాయని దీనిపై కాంగ్రెస్ మొదటి నుంచి కొట్లాడుతుందన్నారు.సుప్రీంకోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ జూన్ 30 వరకు ఎస్బిఐ తిరిగి గడువు కోరడం సరికాదన్నారు.సామాన్యుడికి రెండు లక్షలు అకౌంట్లో జమ అయితే ఐటీ నోటీసులు ఇచ్చే ఎస్బిఐ వేలకోట్ల అకౌంట్ల వివరాలను ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.మే 30 తర్వాత ఎన్నికలు వస్తాయి మనలను ఎవరు ఏమి చేయలేరని అనుకుంటున్నారని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎస్బిఐ అధికారులపై చర్యలు తప్పవన్నారు.వెంటనే ఎలక్ట్రోల్ బాండ్ల సమాచారాన్ని బహిర్గత పరచాలని మోడీ,ఎస్బిఐ దిగివచ్చే వరకు తమ పోరాటం ఆగదనీ హెచ్చరించారు.

# నూతన మహిళా వృద్ధాశ్రమం ప్రారంభం





### ప్రతి నియోజకవర్గానికి ఒక వృద్ధాశ్రమం ఏర్పాటుకు చర్యలు

నల్లగొండ మార్చి 07(ప్రజాజ్యోతి): జిల్లాలోని శామిర్పేట్ వద్ద కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3.20 ఎకరాల్లో 15 కోట్లతో నిర్మించిన మహిళా వృద్ధాప్య ఆశ్రమాన్ని (రుద్రమ దేవి ఓల్డ్ ఏజ్ హోం సొసైటీని) రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమం, గిరిజన అభివృద్ధి శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి, మునుగోడు శాసన సభ్యులు, అలాగే జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్, తదితరులు ప్రారంభించారు. అనంతరం కోమటిరెడ్డి సుశీలమ్మ విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు ప్రతి నియోజకవర్గానికి ఒక వృద్ధాశ్రమాన్ని ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పెద్దవాళ్ళు పసి పిల్లలతో సమానమని, వారి ఆలన పాలన చుస్కోవల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఎంతో ఉందన్నారు. వాళ్ళు లేకుంటే మనం లేమని అన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకుంటే ఇలాంటి ఆశ్రమాల అవసరం మనకి రాదని అన్నారు. ప్రభుత్వం వృద్దులకు అండగా ఉంటుందని తెలిపారు. అలాగే నీటిని అందిస్తామని చెప్పారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. అదే విధంగా మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని తెలిపారు. ఈ రుద్రమ దేవి సొసైటీ మనందరికీ ఆదర్శమని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను ఆరు గ్యారెంటీలతో రూపకల్పన చేసిందన్నారు. తొలి విడతగా ఆర్టీసీ బస్సు ఉచిత ప్రయాణానికి, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ లభించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, పాలకుర్తి, శాసనసభ్యులు యశశ్విని రెడ్డి, భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం, తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్, రాణి రుద్రమ్మ మహిళా సొసైటీ సీఈవో కవిత రెడ్డి, జనగాం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, పాత్రికేయులు, జనగాం యాదాద్రి భువనగిరి జిల్లా లా ప్రజలు కోమటిరెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగూడూరు బిజెపి మండల అధ్యక్షుడుగా నునుబోతు సైదులు యాదవ్

అడ్డగూడూర్ మార్చి 7 ప్రజా జ్యోతి న్యూస్: యాదగిరి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని జానకిపురం గ్రామానికి చెందిన నునుబోతు సైదులు యాదవ్ అడ్డగూడూరు బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు గా నియమితులు కావడం జరిగింది ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు సైదులు యాదవ్ మాట్లాడుతూ పార్టీ అధ్యక్షు డుగా నియమించిన యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ ,మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర్ రావు,తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి కడియం రామచంద్రయ్య,తుంగతుర్తి కన్వీనర్ కాపు రవి,కూరాకుల వెంకటేశ్వర్లు,మాజీ అధ్యక్షుడు కడియం సోమన్న,సీనియర్ నాయకులకు,మండల నాయకులకు నాకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన నాయకులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎలాంటి రాజకీయ కుటుంబ నేపథ్యం లేకున్న బిజెపి పార్టీ కోసం కష్టపడ్డ తనను మండల పార్టీ అధ్యక్షులుగా నియమించడం తనకు ఎంతో గర్వకారణమని ఇది కేవలం భారతీయ జనతా పార్టీలో మాత్రమే సాధ్యమైతుందని తెలిపారు.పార్టీ బలోపేతానికి స్వశక్తుల కృషి చేస్తానని అందరి సహకారంతో ముందుకు వెళ్తానని తెలియజేసారు రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.



## ముగిసిన ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు



గరిడేపల్లి మార్చి 07(ప్రజా జ్యోతి): హుజూర్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విభాగం ఒకటి%డ% రెండు ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి ఏడు రోజుల ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులు గురువారంతో ముగిశాయి.సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయినిగూడెం,కాల్వపల్లి గ్రామాలలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులు మార్చి ఒక్కటిన మొదలై గురువారం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ భీమాంజనేయ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నేను అనే భావనను విడిచి మనం అనేటటువంటి భావన పెంపొందించుకోవాలని ఎన్ఎస్ఎస్ వల్లనే సాధ్యమవుతుందని కొనియాడారు.విద్యార్థి దశ నుంచే సేవా భావం,క్రమశిక్షణ,సమాజంపై అవగాహన కల్పించేందుకు జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్)ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, తమ కళాశాలలతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలోను,ప్రజలను సమాజ సేవ పట్ల చైతన్యపర్చడంలోను ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల కృషి వెల కట్టలేనిదని,సమాజంలో ఉన్నవారిని చైతన్యపర్చడంతో పాటు,సమాజ సేవను తమ సేవగా భావించే భావజాలం విద్యార్థి దశ నుంచే అలవాటు చేయడం ద్వారా దేశ భవిష్యత్తుకు పునాదులు వేసినట్లవుతుందన్నారు.ప్రతిఫలం ఆశించకుండా సేవా మార్గం పట్టేవారే ఎన్ఎస్ఎస్ ఈ వాలంటీర్లుగా సమాజాభ్యుదయమే ధ్యేయంగా జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్)ను1969 సెప్టెంబరు 24న ఏర్పాటు చేశారన్నారు. కళాశాలలకు చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్లు ఒక్కో గ్రామాన్ని దత్తత తీసుకుంటు,ఆర్థికంగా, సామాజికంగా,విద్యాపరంగా వెనుకబాటు ఉన్న గ్రామాలను ఎంపిక చేశామని,ఆయా గ్రామాల్లో వారం రోజులు పాటు ప్రత్యేక శిబిరాలు నిర్వహించమన్నరు. విద్యార్థులు(వాలంటీర్లు) రోజూ ఏదో ఒక రూపంలో ప్రజలకు తమ ఇంటింటికీ వెళ్లి పరిసరాలు,వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించి,మూఢ నమ్మకాలపై చైతన్యవంతం చేశారన్నారు. మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యాన్ని వివరిస్తు,తాగునీటి వనరులను ఆయా శాఖల అధికారులు, సిబ్బందితో కలిసి క్లోరికేషన్ చేశారని,వైద్య,రక్తదాన శిబిరాలు నిర్వహించారన్నారు.బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తు,ప్రభుత్వ పథకాలు పొందడంపై అవగాహన కల్పించారు. ఓటరుగా పేరు నమోదు చేసుకోవడం,ఓటు విలువ తెలియజేయడం,ఉన్నత లక్ష్యాలు,సమాజానికి మేలు చేసే వ్యక్తిని ప్రజాప్రతినిధిగా ఎంపిక చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేశామన్నారు.చదువు విలువను తెలియజేసి,పెంపొందించి అక్షరాస్యతను పెంచడమే లక్ష్యమన్నారు.ఎన్ఎస్ఎస్లో చేరిన విద్యార్థుల్లో వ్యక్తిగత క్రమశిక్షణ,వ్యక్తిత్వ వికాసం పెంపొందించడానికి ప్రస్తుత యువత ప్రాధాన్యమిస్తుందన్నారు.ప్రజా చైతన్యంతో పల్లెలు ప్రగతిబాట పడతాయన్నారు.తర్వాత ఈ ప్రత్యేక శిబిరంలో పాల్గొన్న వాలంటీర్లకి సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు.ఏడు రోజుల ఎన్ఎస్ఎస్ క్యాంపు ను విజయవంతంగా సక్సెస్ చేసిన ఎన్ఎస్ఎస్ విభాగ అధికారులు శ్రీనివాసరావు,డాక్టర్ నాగేష్ లను అభినందించారు.ఈ కార్యక్రమంలో రాయినిగూడెం ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు,రాయిని గూడెం,కాల్వపల్లి స్పెషల్ ఆఫీసర్ కురుమయ్య కళాశాల (ఐక్యూఏసీ) కోఆర్డినేటర్ నాగరాజు,ఎన్ఎస్ఎస్ విభాగ అధికారులు శ్రీనివాసరావు, డాక్టర్ నగేష్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



## అడ్డగూడూరు అంగన్వాడి కేంద్రంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

అడ్డగూడూరు మార్చి 7 ప్రజాజ్యోతి న్యూస్: అడ్డగూడూర్ మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. మహిళా దినోత్సవ వేడుకలలో తల్లులు, గర్భిణీలు, బాలింతలు పాల్గొని మహిళా దినోత్సవం జరుపుకొని మహిళల సాధికారత గురించి మహిళ హక్కుల గురించి లింగ వివక్షత గురించి తల్లులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు ఎంపీటీసీ భారతమ్మ, అంగన్వాడి టీచర్లు పూల పెల్లి రాములమ్మ, పెగడపల్లి సోమనాగేశ్వరి, బండారి మల్లమ్మ, ఆయాలు విజయ, జయమ్మ, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా వ్యవసాయ అధికారి ఎరువుల దుకాణాలు తనిఖీ

అడ్డగూడూర్ మార్చి 7 ప్రజాజ్యోతి న్యూస్... : ఈరోజు జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి కె అనురాధ అడ్డగూడూర్ మండలం లో ఎరువుల దుకాణాలు %ఖీ×ఎజురా ఖజురాజురా% ద్వారా తనిఖీ చేసారు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు మరియు పురుగు మందులు అమ్మాలని సూచించారు మరియు చిన్నపాడిశాల లో క్రాప బుకింగ్ ఎన్రొల్మెంట్ అప్ ద్వారా పంటలు పరిశీలించారు ఈ కార్యక్రమంలో %హీరారా% అడ్డగూడూర్ %దీ%. అరుణ కుమారి, %రాజురా% చౌళ్ళరామరం శ్వేత తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులే ఉపాధ్యాయులు, అధికారులు, అయిన వేళ

అడ్డగూడూర్ మార్చి 7 ప్రజా ప్రజా జ్యోతి న్యూస్: అడ్డగూడూరు మండలం కంచనపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులుగా చెడే హరీష్, ఎంఈఓ గా సాహితి, డీఈఓ గా శ్రావ్య, కలెక్టరు గా వైష్ణవి, ఎమ్మెల్యేగా ఎల్లంల వంశీ, వ్యవహరించారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ వై శ్యామ్ కుమార్, ఉపాధ్యాయులు యాకస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# యువతీ యువకులు వాయుసేనలో చేరాలి

### వింగ్ కమాండర్ గురుప్రీత్ అథవాల్.




ఆలేరు, మార్చి 7, (ప్రజాజ్యోతి):అగ్ని వీర్ వాయు అనే పథకం ద్వారా యువతీ యువకులు భారత వాయు సేనలో చేరి దేశ సేవ చేయాలని వాయు సేన వింగ్ కమాండర్ గురుప్రీత్ అథవాల్ పిలుపునిచ్చారు. వాయుసేనలో ఎంపిక కావాలనుకునే యువతీ యువకులకు అవగాహన కల్పించేందుకు గురువారం ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాయిసేన ద్వారా విద్యార్థిని విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు, దేశానికి సేవ చేసే అవకాశం గురించి ఉపాధ్యాయులు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇంటర్మీడియేట్ పూర్తి చేసిన 17 సం.ల 6నెలల నుండి 21 సంవత్సరాల లోపు ఉన్న యువతీ యువకులు జూన్ లేదా జూలై నెలలో వచ్చే నోటిఫికేషన్ ద్వారా దరఖాస్తు చేసుకుని, మూడు దశలలో జరిగే ఎంపిక పరీక్షలలో ఉత్తీర్ణులు అయితే వాయు సేనలో చేరడానికి అర్హులు అన్నారు. వాయు సేనలో చేరిన యువతీ యువకులు 4సంవత్సరాల పాటు తప్పని సరిగా సేవ చేయవలసి ఉంటుంది. ప్రతి నెల 30 నుండి 40 వేల రూపాయల వరకు వేతనంతో పాటు, భోజన వసతితో కూడిన అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి అన్నారు. అదే సమయంలో సార్వత్రిక విద్య ద్వారా ఉన్నత విద్యను కూడా పూర్తి చేయవచ్చు అన్నారు. 4సంవత్సరాల సమయంలో కనబర్చిన పనితీరు మరియు ప్రతిభ ద్వారా 25 శాతం యువతీ యువకులను వాయు సేనలోకి పూర్తి స్థాయి ఉద్యోగులుగా తీసుకునే అవకాశం ఉందని చెప్పారు. 4 సంవత్సరాల అనంతరం సేనలో ఎంపిక కాక పోయినా, కొనసాగే ఇష్టం లేకపోయినా ప్రభుత్వ రంగ సంస్థల్లో మరియు కార్పొరేట్ కంపెనీలలో చేరే అవకాశం ఉందని అన్నారు. అదే విధంగా సేవానిధి ద్వారా సుమారు 11 లక్షల 50వేల రూపాయల నగదు మరియు 48 లక్షల జీవిత భీమా సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాయు సేన నాన్ కమిషన్డ్ అధికారి సందీప్, యాదాద్రి భువనగిరి జిల్లా సీఎంఒ పెసరు లింగా రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మణ్ నాయక్, అసిస్టెంట్ ప్రొఫెసర్ జయపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ కోర్టు సముదాయానికి సోలార్ విద్యుత్ సౌకర్యం

### ఐదో అదనపు జిల్లా జడ్జి వేణు



మిర్యాలగూడ,మార్చి 07,( ప్రజా జ్యోతి ): రాష్ట్ర హై కోర్టు ఆదేశాల మేరకు మిర్యాలగూడ కోర్టు సముదాయంలోని కోర్టు భవనాలకు సోలార్ విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నామని మిర్యాలగూడ ఐదో అదనపు జిల్లా జడ్జి జి.వేణు గురువారం తెలిపారు. మిర్యాలగూడ కోర్టు సముదాయానికి సోలార్ ప్లేట్లు ఏర్పాటు చేసిన వివరాలను తెలిపారు. రాష్ట్రంలోని రెండు కోర్టులు, అంతకంటే ఎక్కువ కోర్టు భవనాలు వున్న సముదాయాలకు సంప్రదాయేతర ఇందనం ను వినియోగిస్తూ,వాటిని ప్రోత్సహించాలన్న లక్ష్యంతో పాటు పర్యావరణ పరిరక్షణ కల్పించే లక్ష్యంతో సోలార్ విద్యుత్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జల,థర్మల్ విద్యుత్ వినియోగం పెరిగుతున్నందున అంతరాయం లేకుండా సౌర విద్యుత్ అందించాలన్న ఉద్దేశ్యంతో హైకోర్టు ఆదేశాలతో సోలార్ ప్లాంట్లను ఆయా కోర్టు సముదయాల్లో ఏర్పాట్లు చేస్తున్నారని ఆయన తెలిపారు. అందులో భాగంగా మిర్యాలగూడ సముదాయంలో 25 కిలో వాట్స్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యమున్న సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు సామాగ్రి పంపించారని తెలిపారు. ఇక్కడ ఉత్పత్తి అయ్యే విద్యుత్ గ్రిడ్ లోకి వెళ్తుందని, అక్కడి నుండి సముదాయంలోని అదనపు జిల్లా కోర్టు, సబ్ కోర్టు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులకు సరిపోను విద్యుత్ సరఫరా అయ్యే అవకాశాలున్నాయని, మిగులు విద్యుత్ ను ట్రాన్స్ కో కు బదిలాయిస్తారని, వాటి లెక్కలు విద్యుత్ అధికారులు ఇస్తారని అన్నారు. దీనివలన కోర్టు సముదాయానికి విద్యుత్ బిల్లుల భారం తగ్గుతుందని అన్నారు.వైరింగ్ పనులుజరుగుతున్నాయని త్వరలో సోలార్ విద్యుత్ సరఫరా జరుగుతుందని ఆయన తెలిపారు.




## పయనీర్ కంపెనీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

యాదాద్రి(వలిగొండ)మార్చి 07(ప్రజాజ్యోతి న్యూస్): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వలిగొండ మండలంలోని వెలువర్తి గ్రామంలో పయనీర్ కంపెనీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పయనీర్ కంపెనీ టీఎస్ఎం రవళి మాట్లాడుతూ మహిళల స్వేచ్ఛ స్వతంత్రం సమానత్వం అణచివేతలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం నుంచే అంతర్జాతీయ మహిళా దినోత్సవం పుట్టుకొచ్చిందని మహిళలు అన్ని రంగాల్లో ముందుండి అభివృద్ధి చెందాలని అన్నారు. డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని మహిళలు పురుషులతో సమానంగా ప్రతి ఒక్క రంగంలో అభివృద్ధి చెందాలని అన్నారు. మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు. పండ్లు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సత్యమ్మ , పంచాయతీ కార్యదర్శి నరేందర్, స్టాఫ్ నర్స్ సుమతి, ఆశా వర్కర్లు లక్ష్మి.జ్యోతి.రేష్మ.లక్ష్మీ నరసమ్మ. ఎండిఆర్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కొండంపేట వాసికి ఉస్మానియా డాక్టరేట్



అడ్డగూడూరు మార్చి 7 ప్రజా జ్యోతి న్యూస్: అడ్డగూడూరు మండలం కొండంపేట గ్రామానికి చెందిన చిప్పలపల్లి నాగరాజు భూగర్భ శాస్త్రంలో ప్రొఫెసర్ జి. ప్రభాకర్ పర్యవేక్షణలో మహబూబ్‌నగర్ జిల్లా మద్దూరు మండలంలో త్రాగు, సాగునీటి ప్రయోజనలు, భూగర్భ జల నాణ్యత అంశంపై పరిశోధన జరిపినందుకుగాను అతనికి గురువారం ఉస్మానియా యూనివర్సిటీ డాక్టర్ ప్రధానం చేసింది అత్యంత కింది స్థాయి నుంచి వెళ్లి వందేళ్ల చరిత్ర ఓయూ నుండి పీహెచ్ డీ (%ూష్ణ%) పట్టాను సాధించడంపై గ్రామస్తులు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. పట్టా పొందిన నాగరాజు కు యూనివర్సిటీ ప్రొఫెసర్లు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేళ్ళ చరిత్ర గల ఓయూలో పీహెచ్డీ పూర్తి చేయడం గర్వంగా ఉందన్నారు, కింది స్థాయి నుంచి సాగిన నా ప్రయాణంలో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.. ముఖ్యంగా జన్మనిచ్చిన తల్లిదండ్రులు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు... సమాజ అభివృద్ధిలో ఎల్లప్పుడూ నా వంతు పాత్ర పోషిస్తానని ఆయన తెలిపారు.




# భారత్ గ్యాస్ ఈ కేవైసీ తప్పనిసరి

## అరుణ ఎంటర్ప్రైజెస్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 07(ప్రజా జ్యోతి):సూర్యాపేట పట్టణంలో అరుణ ఎంటర్ప్రైజెస్ భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్స్ తమ కస్టమర్లకు ఈ కేవైసీ తప్పక చేపించు కోవాలని గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.ఐ ఆర్ ఐ ఎస్ ప్రామాణికం,వేలిముద్ర తప్పనిసరిగా నమోదు చేపించు కోవాలని సూచించారు.అరుణ ఎంటర్ప్రైజెస్ లో భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్స్ 38,000 మంది ఉండగా 8,000 మంది కనెక్షన్స్ డిజేబుల్ గా ఉన్నాయన్నారు.3 సంవత్సరాలు గ్యాస్ అందుబాటులో ఉన్న వారికి ఈ కేవైసీ చేసుకోవడానికి వీలుంటుంది.రాష్ట్ర ప్రభుత్వం 500 కే గ్యాస్ సబ్సిడీ పథకం అర్హులని తెలిపారు.భారత్ గ్యాస్ ఈ కేవైసీ పూర్తి చేసుకున్న కనెక్షన్లు 15,000 ఉండగా ఇంకా కేవైసీ చేసుకొని కలెక్షన్లు11,000 ఉన్నాయని తెలిపారు.ఈ కేవైసీ నమోదు సమయంలో ఏవైనా అప్డేట్ లేకుంటే బ్యాంక్ అకౌంట్,ఆధార్ కార్డ్ సంబంధిత వివరాలు నమోదు చేసుకోగలని సూచించారు.ప్రభుత్వం 500 కే గ్యాస్ సిలిండర్ సబ్సిడీని ప్రజల ఖాతాలో నేరుగా నమోదు చేస్తున్నట్టు ప్రభుత్వం పేర్కొంది.దీనికి గాను మొదట వినియోగదారుడు పూర్తిగా మొత్తం అమౌంట్ను చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.అందులో కేంద్ర కాంట్రిబ్యూషన్ 46.90 రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం 429.60 రూపాయలు మొత్తం కలిపి 476.60 గ్యాస్ ఖాతాదారుని ఎకౌంట్లో జమ కా నున్నాయని తెలిపారు.ఉజ్వల గ్యాస్ కలెక్షన్లు కేంద్ర ప్రభుత్వం 300 రూపాయల సబ్సిడీ ఇస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం 129.60 రూపాయలు కలిపి మొత్తంగా 476.60 ఇస్తున్నట్టు తెలిపారు.500 కే గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పొందిన కనెక్షన్లు కె.సాయమ్మ కన్స్యూమర్ నెంబర్ 12338 సూర్యాపేట పట్టణం,డి.సైదులు కన్స్యూమర్ నెంబర్ 15858,ఉజ్వల గ్యాస్ కలెక్షన్ ఎడవెల్లి సంధ్య కన్స్యూమర్ నెంబర్ 102447343 ఈ వినియోగదారునికి కేంద్ర ప్రభుత్వం 300 రూపాయలు,రాష్ట్ర ప్రభుత్వం 129.60 పైసలు కలిపి మొత్తం నేరుగా 476.60 జమ చేయడం జరిగిందని తెలిపారు.



# నమిల హైస్కూల్ మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

రాజపేట, మార్చి 7 (ప్రజా జ్యోతి) నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు గురువారం రాజపేట మండలం నమిల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అపర్ణ, శ్రీలత, వెంకటరమణ, కృపా, ప్రచారిని, హేమలత, జయంత, బావిక లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధితోనే దేశ పురోగతి







## జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

సూర్యాపేట కలెక్టరేట్,మార్చి 07(ప్రజాజ్యోతి):గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లతా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజ సేవలో మహిళలు ముందు ఉండటం,ఓర్పు,సహనంతో కుటుంబాలను తీర్చిదిద్దుతారని మహిళలలు అభివృద్ధి చెందితేనే దేశం పురోగతిలో ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు.సూర్యాపేట జిల్లాలో అదనపు కలెక్టర్లు ఇద్దరు కూడా మహిళలు కావటం చాలా అదృష్టం గా భావిస్తున్నాని,వారి సహకారం తో జిల్లాను అభివృద్ధి లో ముందుంజలో ఉంచుతాన్నని,అర్హులైన వారు చివరి వరసలో ఉన్నవారికి పథకాలు అందేలా కృషి చేస్తాన్నాని తెలిపారు.ఈ జిల్లాలో ఉన్న మహిళలు గ్రూప్ లు గా ఏర్పడి,బ్యాంక్ ల ద్వారా లోన్లు తీసుకొని నాణ్యమైన వస్తువులను ఉత్పత్తి చేస్తూ మన జిల్లాలోనే కాదు వేరే జిల్లాలకు కూడా ఎగుమతి చేయటం శుభపరిణామం అని తెలిపారు.పి ఎం ఎఫ్ ఎం ఈ లో మన జిల్లాను మొదటి ర్యాంక్ లో ఉంచిన్నందుకు మహిళలందరికి కృతజ్ఞతలు తెలిపారు.స్త్రీ లేనిదే మానవ మనుగడ లేదని తెలిపారు.అలాగే పని చేసే ప్రదేశాలలో మహిళలను ఎవరైనా వేధించిన,అగౌరవ పర్చిన వారి పై కఠినమైన చర్యలు తీసుకుంటాన్నని తెలిపారు.తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు మహిళలు గురించి పాడిన పాటలు బాగున్నాయని వారిని జిల్లా కలెక్టర్ అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ)బి ఎస్ లత మాట్లాడుతూ మహిళలపై ఎవరు వివక్షత చూపరాదని,మన పిల్లలని తప్పటడుగులు వేయకుండా మహిళల పట్ల గౌరవంగా ఉండేలా పెంచాలని,కుటుంబ బంధాలను భాద్యతగా సక్రమంగా నిర్వహించాలని తెలిపారు.మహిళల కు విద్య,వైద్యం,ఆస్తి,ఓటు హక్కు అనేవి సమానంగా రాజ్యాంగం ద్వారా పొందామని ఈ అవకాశం కల్పించిన అంబేద్కర్ ని కొనియాడారు.మహిళలు అందరు అన్ని రంగాలలో రాణించాలని అలాగే పౌష్టిక ఆహారం తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.సూర్యాపేట జిల్లా కలెక్టర్ వికలాంగులకు ఒక్కొక్క స్కూటీ విలువ 1,25,000 రూపాయలు గల 15 స్కూటీలను,అలాగే ఒక్కొక్క ఛార్జింగ్ బ్యాటరీ తో నడిచే త్రి వీలర్ చైర్ విలువ 80,000 రూపాయలు గల 6 త్రి వీలర్ చైర్లను,సుమారు 25 లక్షల రూపాయలు విలువ గల వాహనాలను లబ్ధిదారులకు అందజేశారు.వినికిడి లోపం ఉన్న ఎనిమిది మందికి వినికిడి యంత్రాలు అందజేశారు.మాటలు రాని నలుగురు మూగ విద్యార్థులకు చదువుకొనుటకు నాలుగు సెల్ ఫోన్లు అందజేశారు.ఈ కార్యక్రమం లో సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ అన్నపూర్ణ, చివ్వెంల ఎంపీపీ కుమారి,మఠంపల్లి ఎంపీపీ పార్వతి,కోదాడ ఎంపీపీ మల్లెల రాణి,పెనపహాడ్ జెడ్పిటిసి అనిత,కోదాడ జెడ్పిటిసి మందాలపు కృష్ణ కుమారి,జెడ్ పి డిప్యుటీ సీఈఓ శిరీష,ఎస్ సి వెల్ఫేర్ ఆపిసర్ లత,మున్సిపల్ కౌన్సిలర్లు,మహిళ ఉద్యోగులు,అంగన్వాడీ టీచర్లు,తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడికి నివారణ చర్యలు చేపట్టాలి

పెన్ పహాడ్ మండలం మార్చ్ 7 (ప్రజా జ్యోతి): వేసవిలో నీటి ఎద్దడికి నివారణ చర్యలు చేపట్టాలని మండల కేంద్రంలో డిమాండ్ చేస్తూ జిల్లా కార్యవర్గ సభ్యులు నేమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన సిపిఎం మండల కమిటి ఆధ్వర్యంలో పెన్ పహాడ్ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు అనంతరం వినతీపత్రం అందజేసిన సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవిలో గ్రామాలలో నీటి ఎద్దడి లేకుండా ప్రజలందరికీ త్రాగునీరు అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. గ్రామాలలో పంటలు ఎండిపోతున్నాయి కనుక పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేసినారు. కార్యక్రమంలో కార్యదర్శి వర్గ సభ్యులు , జిల్లా కమిటీ సభ్యులు చినపంగి నర్సయ్య, విరాబోయిన రవి, దనియాకుల శ్రీకాంత్, బొమ్మి రెడ్డి గోపిరెడ్డి, నెమ్మాది లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు



# పల్లెల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు



మిర్యాలగూడ, మార్చి 07, ( ప్రజా జ్యోతి ): కాంగ్రెస్ ది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని, పల్లెల అభివృద్ధి కాంగ్రెస్ కే సాధ్యమని మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకోప్పుల సైదులు అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలంలోని కాల్వపల్లి గ్రామం లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో ఎం ఆర్ ఇ జి ఎస్ నిధులతో మంజూరు అయిన సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రచార ఆర్భాటాలు తప్ప, అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడైనా చందంగా తయారయిందని అన్నారు. అభివృద్ధికి మారుపేరుగా కాంగ్రెస్ పార్టీ ఉందని ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసే ఏకైక ప్రభుత్వం తమదేనన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు,మాజీ సర్పంచ్ జంగిలి లింగయ్య యాదవ్, తండా గ్రామ శాఖ అధ్యక్షులు బాదావత్ ప్రతాప్ సింగ్ , సిరిశాల సాలయ్య,సీనియర్ నాయకులు దామ సైదులు యాదవ్, ఉగిడి అంజయ్య యాదవ్ , వీరెపల్లి రామకృష్ణారావు,జంగిలి లింగయ్య యాదవ్ ,బడేటి నాగరాజు, దారా చింటూ,జెట్టి వెంకటయ్య, షేక్ దస్తగిరి, చింతకాయల లక్ష్మయ్య, ముసిని రామ నర్సయ్య, చెన్నబోయిన సైదులు, నేరెళ్ల సంజయ్ కుమార్, పదిరే వినోద్ కుమార్, బత్తుల నాగరాజు,జంగిలీ గోపి, గుండెబోయిన కిరణ్ , శిరీషాల హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.